www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

సోమవారం | 01 | జూన్ | 2026 పేజీలు : 7

## తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీక ఎన్‌టిఆర్

-వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల





2 లో

- వైకల్యం లేని వారికి వికలాంగ ధృవీకరణ పత్రాలు
- వైద్యుల సాయంతోనే సాగుతున్న దందా
- రూ. 50వేల నుంచి లక్ష వరకు వసూళ్లు





# పెద్దాసుపత్రి కేంద్రంగా.. నకిలీ దందా...!

ఖమ్మం పెద్దాసుపత్రి కేంద్రంగా నకిలీ రాకెట్ దందా పెద్ద ఎత్తున సాగుతుంది. గ్రామాల్లో వికలాంగ ధృవీకరణ పత్రం ఇప్పిస్తే నెలకు నాలుగు వేల పింఛన్ అంటూ సామాన్యులకు ఆశ చూపించి పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్నారు. ఐదేండ్ల నుంచి ఈ దందా యథేచ్ఛగా సాగుతుంది. ఏ వైకల్యం లేకపోయినా ఫోటోలు అంగవైకల్యం ఉన్నట్లు తీయించి ధృవీకరణకు దరఖాస్తు చేస్తున్నారు. వైకల్యం లేని వారికి ధృవీకరణ పత్రం రావటం పింఛన్ కూడా ప్రతి నెల వస్తుండడంతో నకిలీ దందా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

-ప్రజాపక్షం/ఖమ్మం

2 లో





ఈ ఫోటోలో ఉన్న వ్యక్తికి ఎటువంటి అంగవైకల్యం లేదు. వ్యవసాయ పనులతో పాటు ఇప్పటికీ హమాలీ పని చేస్తుంటాడు. నడకలోనూ ఎటువంటి లోపము లేదు. 50 ఏళ్లకు అటు ఇటుగా ఉండే ఈ వ్యక్తిని ఇలా ఫోటో తీయించి 40 శాతం పైబడి వైకల్యం ఉన్నట్లు ధృవీకరణ పొందెందుకు ప్రయత్నం చేశారు. ఇలా ఏ వైకల్యం లేకున్నా ఇలా ఫోటోలు తీయించి పింఛన్ పొందుతున్న వారి సంఖ్య ఖమ్మం జిల్లాలో గణనీయంగా ఉంది.

# పేటలో కేటుగాడు..!



- కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి టోకరా..?
- సర్వేనెం.108లో 15 ఎకరాలకు పైగా భూమి విక్రయం..!
- చోద్యం చూస్తున్న ప్రభుత్వ యంత్రాంగం
- ప్రభుత్వ ఆస్తులు కాపాడకుంటే మాయమయ్యే ప్రమాదం

**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** పేటలో మరోసారి ప్రభుత్వ భూముల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.108లో ఉన్న అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించినట్లు ప్రచారం సాగుతోంది. పట్టణానికి చెందిన ఆగర్భ శ్రీమంతుడు తన ఆధీనంలో ఉన్నట్లు చెబుతున్న సుమారు 15 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని నారవారిగూడెంకు చెందిన వ్యక్తులకు ఎకరా రూ.50 లక్షలకు పైగా విక్రయించినట్లు సమాచారం. గుర్రాలచెరువు రహదారికి ఆనుకుని, మున్సిపాలిటీ పరిధిలో

మిగతా 2లో..

## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు



- -మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- రూ.5.20 కోట్లతో కొండాపురం- పొన్నెకల్లు రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలంలో కొండాపురం పొన్నెకల్లు రోడ్డుకు రూ.5.20కోట్ల వ్యయంతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంతో మంత్రి మాట్లాడారు...రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో

మిగతా 2లో..

# పెద్దాసుపత్రి కేంద్రంగా నకిలీ దందా..!

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం పెద్దాసుపత్రి కేంద్రంగా నకిలీ రాకెట్ దందా పెద్ద ఎత్తున సాగుతుంది. గ్రామాల్లో వికలాంగ ధృవీకరణ పత్రం ఇప్పిస్తే నెలకు నాలుగు వేల పింఛన్ అంటూ సామాన్యులకు ఆశ చూపించి పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్నారు. ఐదేండ్ల నుంచి ఈ దందా యథేచ్ఛగా సాగుతుంది. ఏ వైకల్యం లేకపోయినా ఫోటోలు అంగవైకల్యం ఉన్నట్లు తీయించి ధృవీకరణకు దరఖాస్తు చేస్తున్నారు. వైకల్యం లేని వారికి ధృవీకరణ పత్రం రావటం పింఛన్ కూడా ప్రతి నెల వస్తుండడంతో నకిలీ దందా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. జిల్లా వ్యాప్తంగా నకిలీ వికలాంగ ధృవపత్రాలు ఖమ్మం పెద్దాసుపత్రి నుండే జారీ అవుతుండటం గమనార్హం. ఈ నకిలీ దందా వ్యవహారంలో కొందరు రాజకీయ నాయకులు, వైద్యులు, ఇతర శాఖల అధికారులు జోక్యం చేసుకుంటున్నారు. ఒక పైరవీకారు ఫోటో స్టూడియో యజమానితో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగులు ఒక ముఠాగా ఏర్పడి ఈ నకిలీ ధృవపత్రాలతో పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు. గ్రామాల్లో వయస్సుతో సంబంధం లేకుండా, వైకల్యంతో నిమిత్తం లేకుండా కొందరిని ఎంపిక చేసుకుని ఎర వేస్తున్నారు. గ్రామాల్లో ఉండే పైరవీకారులను కలుపుకుని వారికి ఐదు నుంచి పది వేల రూపాయలు ఇస్తున్నారు. వారు గ్రామాల్లో వికలాంగ పింఛన్ కోసం ఆశపడే వారిని వీరి వద్దకు పంపుతున్నారు. ఆధార్, ఓటరు కార్డు, ఇతర వివరాలు సేకరించి వైరా పట్టణంలోని ఓ స్టూడియోలో అంగవైకల్యం చూపేవిధంగా ఫోటోలు తీయిస్తారు. ఒక్కొక్కరి వద్ద నుంచి రూ. 40వేల నుంచి రూ.60వేల వరకు వసూలు చేస్తున్నారు. జీవిత కాలం వికలాంగ పింఛన్ వస్తుంది కదా అన్న ఆశతో వారు అడినంత సమర్పించుకుంటున్నారు. వసూలు చేసిన దానిలో కొంత మొత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉద్యోగులు, వైద్యులకు ముట్టజెప్పి వికలాంగ ధృవపత్రాలు తీసుకు వస్తున్నారు. కొందరు ధృవపత్రాలను చూసి గ్రామ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు విస్తుపోతున్నారు. కనీసం ఐదు శాతం కూడా వైకల్యం లేని వారికి 60 శాతానికి మించి వైకల్యం ఉన్నట్లు ధృవపత్రాలు జారీ అవుతుండటం గమనార్హం. నకిలీ ధృవపత్రాలు పొందుతున్న వారిలో అన్ని వర్గాల వారు ఉండటం గమనార్హం. ఖమ్మం రూరల్, వైరా, కొణిజర్ల, మధిర సహా జిల్లా వ్యాప్తంగా ఈ నకిలీ దందా ద్వారా ధృవ పత్రాలు పొంది పింఛన్ పొందుతున్నట్లు తెలుస్తుంది. ఈ ముఠా దందా వ్యవహారం ఖమ్మం జిల్లాలో ఐదేండ్లుగా యథేచ్ఛగా సాగుతున్న ఎందుకో ఎవరు పట్టించుకోవడం లేదు. గ్రామాల్లో ఏ వైకల్యం లేకున్నా నెలకు నాలుగు వేల పింఛన్ పొందడం చూసి మరి కొందరు ఈ ముఠాను ఆశ్రయిస్తున్నారు. దీనితో వీరి వ్యాపారం దిన దిన ప్రవర్ధమానమవుతుంది.

**విచారణ జరిపితే గుట్టు రట్టు :**

నకిలీ వికలాంగ పింఛన్ల వ్యవహారంపై విచారణ జరిపితే విస్తుగొలిపే విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. ఏ వైకల్యం లేకుండా యుక్త వయస్సు నుంచి వృద్ధుల వరకు పింఛన్లు పొందుతున్న తీరు ఆశ్చర్యపరుస్తుంది. ఖమ్మం ఆసుపత్రిలో ఈ ముఠాతో చేతులు కలిపిన సిబ్బంది, వైద్యులు ఎవరనేది కూడా తేల్చాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా నకిలీ ధృవపత్రాలతో పింఛన్ పొందుతున్న వారిపైన గ్రామస్థాయిలో విచారణ జరపాల్సి ఉంది. విచారణ అనంతరం ధృవపత్రాల జారీ, వసూళ్లు వీటిపై తగు చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇటువంటి నకిలీ ముఠాలు తమ దందాలను సాగించే అవకాశం ఉండదు. వైకల్యం లేకున్నా పింఛన్లు పొందుతున్నవారి నుంచి గతంలో పొందిన పింఛన్ సొమ్మును రికవరీ చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఐదేండ్ల నుంచి ఈ నకిలీ దందా సాగుతున్న ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో, దీని వెనక ఉన్న అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ప్రతి నెల నకిలీ పింఛన్ దారులు లక్షలాది రూపాయలు కాజేస్తున్న వ్యవహారంపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీక ఎన్‌టిఆర్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఒక వ్యక్తి కాదని తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఎన్‌టిఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందన్నారు. ఈ శిబిరంలో క్యాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మ వ్యాధులు, నేత్ర, స్త్రీ రోగ, శిశు, ఈఎన్‌టి, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు వైద్య సేవలు అందించారు. రక్త పరీక్షలు, షుగర్, బిపి, ఈసిజి, ఎక్స్‌రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు బత్తినేని ప్రకాష్ సమకూర్చారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) ఖమ్మం శాఖ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు సహకారం ప్రశంసనీయమని మంత్రి తుమ్మల తెలిపారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన కమ్మ మహాజన సంఘ ప్రతినిధులను మంత్రి అభినందించారు. శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమ్మ మహాజన సంఘం బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, తుమ్మల యుగంధర్, కమ్మ మహాజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లు రఘు సత్యనారాయణ, చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డా।। పోతినేని భుమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బత్తినేని ప్రకాష్ పాల్గొన్నారు.

# పేటలో కేటుగాడు..!



**(మొదటిపేజీ తరువాయి)**

అత్యంత అభివృద్ధికి అవకాశాలు ఉన్న ప్రాతంలో ఈ భూమి ఉండటం గమనార్హం. రహదారి సౌకర్యం, పట్టణానికి సమీపం, భవిష్యత్‌లో వాణిజ్య ప్రాధాన్యంత పెరిగే అవకాశాలున్న నేపథ్యంలో ఈ భూముల విలువ కోట్ల రూపాయలు పలకనున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

**గతంలోనూ ఆరోపణలు ? :**

ఆ ఆగర్భ శ్రీమంతునిపై భూముల వ్యవహారంలో గతంలో పలు ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. సదరు వ్యక్తి దొంతికుంట చెరువు శిఖ భూములను ఆక్రమించి తప్పుడు పత్రాలతో విక్రయాలు జరిపనట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. కాగా ఆ వ్యవహారం పూర్తిగా వెలుగులోనికి రాకముందే చల్లారిపోయిందని, ఇప్పుడు అదే తరహాలో మరో సారి ప్రభుత్వ భూములపై కన్నేశారనే విమర్శలు వినవస్తున్నాయి.

**ఫామ్ హౌస్ కోసం కొంత ఉంచుకుని :**

కేటుగానిగా చెప్పుకునే ఈ శ్రీమంతుడు తన ఫామ్ హౌస్‌కు వెళ్లేందుకు అవసరమైన కొంత భూమిని మాత్రం తనవద్ద ఉంచుకుని మిగతా భూమిని దశలవారీగా విక్రయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయలు చేతులు మారినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కొనుగోలు దారులు పనులు ప్రారంభం :**

తప్పుడు పద్దతుల్లో విక్రయించిన ఆ భూమిలో ఇప్పటికే కొనుగోలు దారులు బోరు వేయించి విద్యుత్ మీటర్ పొందేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. దీంతో భూమి విక్రయం జరిగిన విషయం బహిర్గతం కావడంతో పట్టణంలో తీవ్ర చర్చ సాగుతోంది.

**మున్సిపాలిటీ అవసరాలకు ప్రభుత్వ భూములు ఎక్కడ ? :**

ఇటీవల అశ్వారావుపేట మున్సిపాలిటీగా అవతరించింది. భవిష్యత్‌లో ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, విద్యా సంస్థలు, క్రీడా మైథానాల కోసం ప్రభుత్వ భూములు అత్యవసరంగా మారనున్నాయి. ఇప్పటికే పట్టణంలో పలు గురుకుల పాఠశాలలు ఉండగా, అవి ఇరుకైన ప్రదేశాల్లో ఉండటంతో పాటు ఆట స్థలాలు లేవు దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది.

**అధికారులు స్పందిస్తారా ? :**

ప్రభుత్వ భూములు అక్రమ ఆక్రమణలు, విక్రయాల ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, విజిలెన్స్ శాఖ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశ్తున్నారు. సర్వే నెంబర్ 108 భూములపై సమగ్ర విచారణ జరిపి అవి ప్రభుత్వ భూములే అయితే వెంటనే స్వాదీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూముల వ్యవహారంలో ఇప్పటికైనా వాస్తవాలు వెలికితీయకుంటే కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాగాళ్ల చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందనే ఆందోళనను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

**(మొదటిపేజీ తరువాయి)** నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఏర్పాటు కానున్న కొండాపురంపొన్నెకల్లు రోడ్డుతో ఈ ప్రాంత రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందన్నారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 25లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని వివరించారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత ముగించుకుంటే రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500బోనస్ కూడా అందజేస్తున్నామని తెలిపారు. పేదలకు పక్కా గృహాలు అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత మంజూరు ప్రక్రియ జూన్ 1నుంచే ప్రారంభం కానందన్నారు. ఈ విడతలో మరో 2.50లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి 2వేలు ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో రూ.5లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 72వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించామన్నారు. ఆరు గ్యారెంటీలతో సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఆర్‌డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, మండల నాయకుడు వెంకటేశ్వరరావు(బాబు), పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజా ప్రతినిధుల, స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల కమ్యూనిస్టు బాలస్వామి

**ప్రజాపక్షం/చింతకాని :** నిబద్ధత గల కమ్యునిస్టు నారపోగు బాలస్వామి అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు.ఆదివారం కొదుమూరు మాజీ సర్పంచ్ నారపోగు బాలస్వామి 4వ వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ కొదుమూరు అభివృద్ధిలో బాలస్వామి పాత్ర మరువలేనిదన్నారు. గ్రామంలో పార్టీ పటిష్టతకు బాలస్వామి కృషి ఎనలేనిదన్నారు. కొదుమూరు గ్రామం ఉన్నంత కాలం బాలస్వామి అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని పోరాటాలు చేసేవాడన్నారు. నేటి యువత బాలస్వామి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ , కూచిపుడి రవి, జిల్లా సమితి సభ్యులు రాసాల మోహన్‌రావు, నారపోగు హేమ, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను , రైతుసంఘం మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, మాజీ సర్పంచ్‌లు పాతూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు, నక్కనబోయిన సుజాత కృష్ణ, బస్వాపురం సర్పంచ్ ఆవుల నర్సింహారావు, నాయకులు నిరుడు గోవిందరావు, భాను, అనిల్, సాయి, ఉపేందర్, పరభూషణాచారి, అనుబోతు వీరబాబు తదితరలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడే సమాజ దిక్సూచి

**-నాగిరెడ్డి ఉద్యోగ విరమణ సభలో మంత్రి పొంగులేటి**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** సమాజానికి ఉపాధ్యాయుడే దిక్సూచి అని సమాజ చైతన్యానికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం రూరల్ మండలం ముత్తగూడెంలో జరిగిన టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు , ఉపాధ్యాయ దర్శిని పత్రిక సంపాదకులు నాగిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా తన ధర్మాన్ని నేరవేర్చుతూ నాగిరెడ్డి ఉపాధ్యాయ హక్కులు, సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. ఉద్యోగానికే విరమణ కానీ సమాజ సేవకు కాదని పొంగులేటి తెలిపారు. నాగిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పలు సెమినార్లు నిర్వహించారు. చైతన్య సదస్సులో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.పద్మతో పాటు ప్రొ।। ఖాసీం, ప్రకృతి వైద్య అవగాహన సదస్సులో డా।। కెవై రామచంద్రరావు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఐడిసి ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్టియు రాష్ట్ర నాయకులు సదానంద గౌడ్, టిపిటిఎఫ్ వ్యవస్థాపక సభ్యులు మనోహర్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, యూటిఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, రంజాన్ పాల్గొన్నారు.

# రైతుల తాగునీటి సమస్యను పరిష్కరించడం అభినందనీయం

-పుణ్యపురంలో బోరు ఏర్పాటు చేసిన కాపా దంపతులు
-ప్రారంభించి, అభినందించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్







**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం పుణ్యపురం గ్రామం సమీపంలో గత కొన్ని సంవత్సరాల నుండి రైతులు తాగునీటి కోసం ఇబ్బందిపడుతున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ వెంగల మరియమ్మ ద్వారా తెలుసుకున్న వైరామున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా పుణ్యపురం, కేశవాపురం,ముద్దనూరు గ్రామ ప్రజల రైతుల సౌకర్యార్థం తాగునీటిని అందించేందుకు చేతిబోరును సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ఆ బోరును వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ , మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ వెంగలి మరియమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు మున్సిపల్ చైర్‌పర్న్ డాక్టర్ కాపా చంద్రకళకు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనంతర ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ రైతుల అవసరాలను గుర్తించి వారికి త్రాగునీటి కోసం చేతిబోరు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతిఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు ఉపయోగపడే సౌకర్యాలు ఏర్పాటు చేస్తే అందరూ అభినందిస్తారని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు పలువురు మాట్లాడుతూ సమస్యను వివరించగానే స్పందించి రైతులకు భరోసా ఇచ్చే విధంగా ఈ ప్రాంతంలో త్రాగునీటి కోసం బోరు ఏర్పాటు చేయడం ఎప్పటికీ మరిచిపోలేమని, ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో త్రాగునీటి కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళ రైతుల సమస్యలను పరిష్కరించడం పట్ల వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంగలి మరియమ్మ, వెంగళ కృష్ణ, మచ్చా బుజ్జి, మట్టూరు నాగేశ్వరరావు, డాక్టర్ లగడపాటి శ్రీచరిత, వైరా ఎస్సై పుప్పాల రామారావు, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, గంగవరపు కిషన్, తోటకూర శ్రీకాంత్, జాల పుల్లారావు, గాలి శ్రీనివాసరావు, ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటిలో సీటు సాధించిన వైరా విద్యార్థులు





**ప్రజాపక్షం/వైరా:** బాసర ఐఐటిలో ప్రథమ సంవత్సరపు ట్రిపుల్ ఐటి అడ్మిషన్స్‌లో వైరా మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఖమ్మంపాటి ఆదిత్య, వైరా ప్రభుత్వ పాఠశాలకు చెందిన షేక్ ఉమర్ ఫారూక్‌లు మొదటి సంవత్సరం అర్హత సాధించారని మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు అదేవిధంగా సిరిపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఇంటూరి సూర్యకుమారి అభినందించారు. అదేవిధంగా స్పోర్ట్స్ కోటాలో రెబ్బవరం హైస్కూల్ నుంచి ఎం.మణి, తేజశ్వని, గన్నవరం ఉన్నత పాఠశాల నుంచి షేక్ సనా ఇంటర్వ్యూకి హాజరయ్యారు. వారి ఫైనల్ రిజల్ట్ తెలియాల్సిందని చావా శ్రీనివాసరావు తెలిపారు.

# సర్పంచ్ చొరవతో తప్పిన ప్రమాదం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెంపులగ్రామంలో సర్పంచ్ చొరవతో ఆదివారం పెద్ద ప్రమాదం తప్పింది. సబ్‌స్టేషన్ సమీపంలో భారీగా మంటలు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ అప్రమత్తమై పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. అలాగే సబ్‌స్టేషన్ పరిసర ప్రాంతాలల్లో మంటలు వ్యాపించడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నప్పటికీ సకాలంలో స్పందించడంతో ప్రమాదం తప్పింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...రైతులు పొలాలు, రహదారుల పక్కన లేదా ఖాళీ ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మంటలు పెట్టవద్దని సూచించారు. గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ చూపిన చొరవపై ప్రజలు ప్రశంసించారు.

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాల్వొడ్డులో తొలగించిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని వెంటనే ప్రతిష్టించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వి. హన్మంతరావు తెలిపారు. తీగల వంతెన నిర్మాణంలో భాగంగా కాల్వొడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కార్పోరేషన్ అధికారులు తొలగించారు. దానికి నిరసనగా శనివారం ప్రభుత్వ సలహాదారుడు వి. హన్మంతరావు తొలగించిన ప్రాంతంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. తీగల వంతెన నిర్మాణంలో భాగంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించడం సరికాదన్నారు. తొలగించిన విగ్రహాన్ని ఎక్కడ పెట్టారో కూడా తెలియదన్నారు. వెంటనే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. త్వరలోనే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, తాళ్లూరి హన్మంతరావు, లక్ష్మ ణ్, రమణకుమార్ యాదవ్, జానయ్య, గురవయ్య, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి



**ప్రజాపక్షం/ మధిర మున్సిపాలిటీ :** జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మధిర డిపో జెఎసి ఆధ్వర్యంలో డిమాండ్స్‌డేను ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా మధిర డిపో కార్మికులు ఎర్ర బాడ్జీలు ధరించి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన వ్యక్తం చేశారు. జెఎసి నాయకులు మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆర్టిసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జూన్ 2న అపాయింటెడ్‌ను అధికారికంగా ప్రకటించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర జెఎసి నాయకులు షేక్.నాగుల్‌మీరా, ఎం.రామచంద్రరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులను కలిసిన కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ లను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు మహ్మద్ జావిద్ సంస్మరణ సభకు ఖమ్మం వచ్చిన సందర్బంగా ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయానికి రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ లు వచ్చారు. ఈ సందర్బంగా వారిని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, తుమ్మల యుగంధర్, సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కమీషనర్ సంపత్‌కుమార్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపల్ కమీషనర్‌గా మధిర పరిధిలో సేవలు నుంచి ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న కమీషనర్ సంపత్ కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు ఆదివారం మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో తనవంతు పాత్ర మరువలేనిదని అన్నారు. తను వెళ్లే చోట మరింత అభివృద్ధి చేయాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మధిర టౌన్ మాజీ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త, మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధనికుమార్, మధిర టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, పాటిబండ్ల సత్యంబాబు, శ్రీనిధి అనిల్‌కుమార్‌నెహ్రూ, తన్నీరు రామకృష్ణ, సంగమేశ్వరరావు, మల్లెల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలతో కుంటుబడుతున్న అభివృద్ధి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మున్సిపాలిటీ ఏర్పడి సంవత్సరమైనా కూడా సంవత్సరంలో ఆరుగురు కమీషనర్లు బదిలీలు కావడంతో కల్లూరు నూతన మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడుతుంది. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందని కల్లూరు మున్సిపాలిటీ ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా నడుస్తుంది. సిసి రోడ్లు నిర్మాణాలు, సర్టిఫికెట్లు మంజూరి, లావాదేవీలు తీర్మానాలు డిజిటల్ కి మార్పులు అమలు తదితర అభివృద్ధి పనులు అన్నీ కూడా తరచూ బదిలీల వలన మునిసిపాలిటీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బదిలీల్లో ఆకస్మిక బదిలీలు కారణంగా మున్సిపాలిటీ ప్రజలు పలు విమర్శలకు దారితీస్తున్నారు. కొత్త మున్సిపాలిటీలో నిధులు వచ్చి టెండర్లు పాడిన పనులు ప్రారంభించకపోవడం అభివృద్ధిలో ముందుకు పోలేక పోవడం నిధులు వినియోగంలో అమలు కాకపోవడం ఒక్కొక్కరు నెలరోజులు 15 రోజులు మాత్రమే ఉండగా శాశ్వత కమిషనర్ రాగానే అన్ని సర్దుబాట్లు అయినాయని అనుకున్నారు. ఈలోగా అకస్మాత్తుగా బదిలీ ఆదేశాలు రావడంతో పనులన్నీ నిలిచిపోయాయి. కొత్త సారు వచ్చి బాధ్యతలు చేపట్టి డిజిటల్ కి ఏర్పడేసరికి లావాదేవీలు ప్రారంభమయ్యేసరికి డిజిటల్‌కి వస్తేనే మళ్ళీ అన్ని పనులు ప్రారంభమవుతాయి. ఈ లోగా మళ్ళీ ఇబ్బందులే కల్లూరులో మున్సిపాలిటీ ఏర్పడి నుంచి ఆర్థిక కష్టాలు, కార్మిక కష్టాలు అనేక సమస్యలతో సతమవుతమవుతూ నూతన పాలకవర్గానికి తలనొప్పిగా మారింది నెలకు కొత్త సారు వచ్చిపోతూ ఉండటం వలన సమస్యలు పుట్టకోటగా పేరుకు పోతున్నాయి. మళ్లీ కొత్త సారు సోమవారం బాధ్యతలు చేపట్టి డిజిటల్ కి వచ్చేసరికి నెలరోజులు పడుతున్నందున లావాదేవీలు అప్పటివరకు ప్రారంభం కానందున సమస్యలు ఇంకా ఎక్కువ అవుతాయి. ఏదైనప్పటికీ కొత్త మున్సిపాలిటీలో కోటి సమస్యలతో సతమతమవుతుంది సమస్యను పాలకవర్గం ప్రభుత్వం పరిష్కరించాలని మునిసిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తాతా మధు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర మున్సిపాలిటీ :** బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ జన్మదినం సందర్భంగా మధిర బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నందు జన్మదినవేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్విట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆ సాయినాథుని కృపతో నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, నాయకులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, గద్దల మాధురి,కోఠారి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## చరిత ఆర్గానిక్స్‌కు రాష్ట్రస్థాయి అవార్డు




ప్రజాపక్షం/పాల్వంచ : ఆర్గానిక్ మరియు సహజ సిద్ధమైన ఉత్పత్తుల సేకరణ, తయారీ రంగంలో పాల్వంచ చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రయర్స్ రాబోయే రోజుల్లో మరింత విస్తృతం కావాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. జనజాతీయ గరీమాఇత్సవ్ 2026 లో భాగంగా చరిత ఆర్గానిక్స్ కల్టివేషన్ సోలార్ డ్రయర్స్ రాష్ట్ర స్థాయి బెస్ట్ ట్రైబల్ అఛీవర్ అవార్డ్ పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా సంస్థ యాజమాన్యం ఎస్. సోమరాజుదొర అందుకొన్నారు. అనంతరం సోమరాజుదొర మాట్లాడుతూ చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రయర్స్ సంస్థను స్థాపించి 18 నెలల కాలంలో అవార్డు రావడం మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. వినియోగదారులకు నేటి కాలానికి అనుగుణంగా ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఆర్గానిక్ మరియు నాచురల్ ఉత్పత్తుల సేకరణ తయారీలో నాణ్యత ప్రమాణాలను పాటించడం ద్వారానే అరుదైన అవార్డు దక్కిందని తెలిపారు.

## నవ లిమిటెడ్‌కు సిఎస్ఆర్ అవార్డు



ప్రజాపక్షం/పాల్వంచ : విద్య ఆరోగ్యం, జీవనోపాదులు మరియు ఇతర కార్యక్ర మాల ద్వారా సామాజిక అభివృద్ధికి చేస్తు న్న కృషికి హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సిఎస్ఆర్ అవార్డును నవ లిమిటెడ్ దక్కించుకొందని సంస్థ వైస్ ప్రసిడెంట్ మరియు యూనిట్ హెడ్, తెలంగాణ ఆపరేషన్, రేర్ అడ్మిరల్ ఎల్‌వి శరత్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మేనెల 30వ, తేదీన హైదరాబాద్ జరిగిన కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ 2025, 2026 సిఎస్ఆర్ అవార్డును త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.నవలిమిటెడ్ ప్రతినిధులు కంపనీ సెక్రటరీ వైస్ ప్రసిడెంట్ వి.ఎస్.ఎన్ రాజు, సిఎస్ఆర్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావులు అవార్డులను అందుకొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఏ. ప్రసిడెంట్ ఏ. దేవేందర్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ ఎం. శరత్‌చంద్ర, సెక్రటరీ శ్రీనివాస్ దేవన్, ట్రెజరర్ సి. రమేష్ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరి ఎస్. నందన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల మే నెల వేతనాల కోత తగదు




ప్రజాపక్షం/పాల్వంచ : ఉద్యోగుల ఆరోగ్య పథకం విధి విధానాలు ఖరారు కాలేదని, ఆసుపత్రులతో ఒప్పందం కుదిరింది లేదని, ప్యాకేజీ రేట్లు నిర్ణయించింది లేదని డిజటల్ హెల్త్ కార్డులు ఇవ్వకుండానే ఈహెచ్ఎస్ చందా 1.05 శాతం మినహాయింపుపై జీవో ఇవ్వకుండానే మే నెల వేతనాల నుండి 1.05 శాతం కోత విధించటం తగదని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని టిఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖ అధికారులు విధి విధానాలు లేకుండానే వేతనాల్లో కోత పెడితే ఎలా అని ప్రశ్నించారు. ఉద్యోగుల, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్ సైట్‌లో నేటి వరకు నమోదు చేయాలని ప్రభుత్వం గడువు విధించినా కానీ ఇంత వరకు పూర్తి కాలేదన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని వేతనాల్లో కోతను నిలిపివేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్‌పాషా, పాల్వంచ మండల ప్రధాన కార్యదర్శి జి. హరిసింగ్, ఉపాధ్యక్షులు ఏ. విజయ భాస్కర్, సత్యశ్రీ, అంబికా జాదవ్, ఎం. రాజులు, టి. వెంకన్న, విటిఆర్ మోహన్‌రావు, బి. మంగీలాల్, సమ్మయ్య, టి. బాలు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో సీట్లు సాధించిన విద్యార్థులు




ప్రజాపక్షం/ మధిర : 30వ తేదీన విడుదలైన ట్రిపుల్‌ఐటి బాసర ఫలితాల్లో జెడ్పిహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థిని కనకపూడి మాన్విత సీటు సాధించిందని, దీనితో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడవ స్థానం, ఐ ప్రతిభ ఫౌండేషన్, హైద్రాబాద్ వారి ప్రతిభా పురస్కారం, ఆర్యవైశ్య ప్రతిభ అవార్డు, మధిర సేవా సమితి పురస్కారం పొందిందని పాఠశాల హెచ్ఎం తోట నర్సింహారావు తెలిపారు. మాన్విత తండ్రి కనకపూడి సుమన్ విద్యుత్ ప్రమాదంలో మరణించినప్పటికీ తల్లి నరేంద్ర కుమారి గ్రామదీపిక ఉద్యోగం చేస్తూ ఇద్దరు ఆడపిల్లలను (మాన్విత, వినూత్న) కష్టపడి చదివించింది. మాన్విత పెద్ద చదవులు చదివించి ప్రయోజకురాలిగా చేయాలనే పట్టుదలలో భాగంగా మొదటి విజయం అందుకుందని ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, జ్ఞానేశ్వరాచారి, కంచిపోగు ఆదాం, పైడిపల్లి కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ఎఎంసి చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి, నాగిరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వేమిరెడ్డి లక్ష్మి తులసి, పిల్లి సునీత, శీలం నర్సిరెడ్డి, పిల్లి మోజేష్, బంధువులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎర్రుపాలెం మండలం మీనవోలు శ్రీ భాస్కర స్కూల్ విద్యార్థి పింగళి భువనేశ్వర్‌రెడ్డి నిన్న ప్రకటించిన ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ భట్లపెనుమర్తి సూర్యనారాయణ తెలిపారు. ఈ విద్యార్థిన్ని ఆయనతో పాటు డైరెక్టర్ బి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వై.శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

# నత్త నడకన రైతు రిజిస్ట్రేషన్..!

**-ఆసక్తి చూపని రైతులు**
**-అడ్డంకిగా మారిన సాంకేతిక సమస్యలు**
**-పేర్లు నమోదు కాకుంటే పథకాలు దూరం**

ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని వ్యవసాయ రైతు నమోదు కార్యక్రమం 2025 మే నెల లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన రైతు నమోదు కార్యక్రమం సంవత్సరం అయినా కూడా పూర్తి కాలేదు. మండలంలో నత్త నడకన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం నడుస్తోంది. మొత్తం రైతులు 22,9 79 కాగా ఇప్పటివరకి 18,224 మాత్రమే పూర్తయినాయి. ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో రైతులు సహకరించనందున పూర్తిస్థాయిలో కావడంలేదని వ్యవసాయ శాఖ అధికారిని రూప తెలిపారు. సంవత్సరం అయినా కూడా పూర్తిస్థాయిలో కాకపోవటంతో రైతులకు పథకాలు దూరమయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

**అవగాహన లేమి...**

అవగాహన లోపం సైబర్ క్రైమ్ భయం సాంకేతిక సమస్య కారణంగా ఈ కార్యక్రమం ముందుకు సాగడం లేదని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వేరే కార్యక్రమాల్లో ఉండటం వలన నమోదు పూర్తి కావడం లేదని పేర్కొన్నారు. మరో కొద్ది రోజుల్లో నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలతో ఉరుకులు పరుగులు పెడుతున్నారు. రైతులకు ఓటిపి భయాలు రిజిస్ట్రేషన్ సమయంలో ఏఈఓలు, అధికారులు ఓటిపి అడుగుతుంటే ఆధార్ లింక్ అయినా మొబైల్స్ కు ఓటిపి అడుగుతుంటే సైబర్ నేరాలు పెరిగినందున రైతులు సహకరించడం లేదని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులలో నత్త నడకన రైతు రిజిస్ట్రేషన్ నడుస్తుందని అధికారులు వివరిస్తున్నారు.




**రైతు నమోదు కాకుంటే ఇబ్బందులు...**

రైతులు తమ సమాచారాన్ని ఏఈఓ లకి ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్న కూడా సమాచారం ఇవ్వడంలో రైతులు ఆలస్యం చేస్తున్నారని పేర్కొంటున్నారు. నమోదు చేయించుకొనిచో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందడం కష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో రైతులకు కూడా అవగాహన లేకపోవడం వలన వారు సమాచారం అందించడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మరోవైపు రైతులు సమాచారం అందించలేకపోవడం తో అధికారులు ఇబ్బందులు పడుతున్నామని తెలుపుతున్నారు. ఏదైనాప్పటికీ కొద్ది రోజుల్లో రైతు నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలతో రైతులు వద్దకు ఏఈవోలు వెళ్తూ వారికి ఫోన్లు చేసి చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి, విశ్వనాధపురం, కల్లూరు, బత్తులపల్లి , రఘునాథ్ బంజర్ రైతు వేదికల పరిధిలో ఉన్న రైతులను పిలిపిస్తూ అవగాహన కల్పిస్తూ కొద్ది రోజుల్లో పూర్తి చేస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారిని వివరించారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**




ప్రజాపక్షం/వైరా : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ మన బాధ్యతగా భావించి ముందుకు పోదాం, ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం అని వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అన్నా రు. ఆదివారం డాక్టర్ కాపాచంద్రకళ పుట్టినరోజు సందర్భంగా వైరాలో లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులతో పలు రాజకీయ పార్టీ నాయకులు చంద్రకళ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు సాయిబాబా మందిరం నందు 500 స్టీల్ గ్లాసులను మందిర నిర్వాహకులకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ చంద్రకళ మురళీకృష్ణ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయంగా ముందు సాగాలని, మనందరం ప్లాస్టిక్ వాడకాలని నిషేధించాలని ఆమె సూచించారు. డిస్పోజల్ ప్లేట్లు గ్లాసులను వాడవద్దని, పేపర్ ప్లేట్లనే వాడాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ అనేది అత్యంత ప్రమాదకరమైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కట్ల సంతోష్, లగడపాటి ప్రభాకర్‌రావు, వుంద్రు శ్యామ్‌బాబు, 20వ వార్డు కౌన్సిలర్ వుంద్రు వరలక్ష్మి, 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత,పెనుగొండ ఉపేందర్, తోటకూర శ్రీకాంత్, చింతోజు నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, బుచ్చిరామారావు, గంగవరపు కిషన్, జాలా పుల్లారావు, ఉయ్యూరు రామకృష్ణ, రాజారావు, రాంగోపాల్, లగడపాటి శ్రీచరిత, సుగ్గల మాధవి, లగడపాటి రాజ్యలక్ష్మి, దొంతెబోయిన చింతయ్య తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ కార్యదర్శి కృష్ణకు ఘన వీడ్కోలు

**-సేవలను కొనియాడిన సర్పంచ్ విజయ, ప్రజలు**

ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండలం రాచన్నగూడెం గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కృష్ణకు ఆదివారం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మడకం విజయ, గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మడకం విజయ మాట్లాడుతూ కనీసం మొబైల్ సిగ్నల్ కూడా సరిగా అందని ప్రాంతంలో గత నాలుగేళ్లుగా కృష్ణ అంకితభావంతో సేవలందించారని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి గ్రామ ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. గత రెండేళ్లుగా సర్పంచ్‌లు లేకున్నా గ్రామంలో తాగునీరు, వీధిలైట్లు వంటి మౌలిక సమస్యలు తలెత్తకుండా కార్యదర్శి సమర్థవంతంగా పని చేశారని ప్రశంసించారు. ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధత అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వగ్గెల వెంకటేష్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ కొర్సా గణపతి, పాత్రికేయుడు కుంజా సూర్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.




# దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయం

**-అన్ని మతాల ఆత్మగౌరవ పరిరక్షణే ప్రజా ప్రభుత్వ విధి**
**-రూ 3.30 కోట్లతో కూసుమంచి గణపేశ్వరాలయ పునర్నిర్మాణ శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి**
**-పుష్కరాల నాటికి భద్రాద్రి పనులు పూర్తి అవుతాయని వెల్లడి**



ప్రజాపక్షం/కూసుమంచి: దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని చారిత్రాత్మక శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం(గణపేశ్వరాలయం)పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు రూ 3.30 కోట్ల వ్యయం తో ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి మతం ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని కాపాడుతామని, దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఇటీవల సమ్మక్క, సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం ఆలయ అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించి, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మోసం చేసిందని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి ఆలయ సమగ్ర రూపురేఖలు మార్చేందుకు రూ 350 కోట్లు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారని, వారం పది రోజుల్లోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ కోసమే ఇప్పటికే రూ 68 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రస్తుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం రూ 1,000 కోట్లు మంజూరు చేసిందని, అందులో భాగంగానే గణపేశ్వరాలయ పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం.. వెనక్కి తీసుకోవాలి

**-దేవుళ్లు, మతాల పేరిట రాజకీయాలు చేసేది కాంగ్రెస్ పార్టీయే : బీజేపీ నాయకులు**

ప్రజాపక్షం/కూసుమంచి: కూసుమంచి మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం అభివృద్ధి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి, కూసుమంచి 5వ వార్డు సభ్యురాలు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ విమర్శించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లడుతూ భారతీయ జనతా పార్టీ పేరును నేరుగా ప్రస్తావించకపోయినా ఒక రాజకీయ పార్టీ దేవుళ్లు, మతాల పేరిట రాజకీయాలు చేస్తోందని మంత్రి వ్యాఖ్యానించడం ఆయన రాజకీయ పరిపక్వతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నది బీజేపీ కాదని, కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే గతంలో ముస్లింలకు అనుకూలంగా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. అలాంటి పార్టీ ఇప్పుడు మత సామరస్యంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాజకీయ విమర్శలు చేసే ముందు ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



## సాటి వారి కష్టాల్లో అండగా నిలుస్తున్న గుంపెళ్లగూడెం ఉద్యోగ సంఘం



**-బాధిత కుటుంబాలకు 50కిలోల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్న సభ్యులు**

ప్రజాపక్షం/కారేపల్లి: సేవా కార్యక్రమాలతో గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్న గుంపెళ్లగూడెం గ్రామ ఉద్యోగ సంఘం మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి అండగా నిలుస్తూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మారుతోంది. ఇటీవల బైక్ ప్రమాదంలో అకాల మరణం చెందిన కున్సోత్ సీతారాములు(చినుకు)కుటుంబాన్ని ఉద్యోగ సంఘం సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే అనారోగ్యంతో మృతి చెందిన ఎర్రబెల్లి ప్రభాకర్ తల్లి కుటుంబాన్ని కూడా పరామర్శించి మరో 50 కిలోల బియ్యాన్ని అందించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు చేయూతనందించడం ద్వారా గ్రామంలో మానవీయ విలువలు, పరస్పర సహకార భావనను పెంపొందిస్తున్నారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నిరుపేదలు, బాధితులకు సహాయం చేస్తూ ఉద్యోగ సంఘం ప్రజల మన్ననలు పొందుతోంది. ఈకార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బానోత్ వీరన్న, ప్రధాన కార్యదర్శి గుగులోత్ శంకర్, సభ్యులు బానోత్ రాంబాబు, భూక్యా వీరన్న(ఆర్మీ)తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి, వీరబాబు, గ్రామ పెద్దలు సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యత, మానవత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య పదవీ విరమణ

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య 37 సంవత్సరాలు విద్యారంగంలో ఉపాధ్యాయ, అధ్యాపక మరియు ఎన్‌సిసి సంస్థలో వివిధ స్థాయిలలో ఉన్నత సేవలు అందించి పదవి విరమణ పొందిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు మరియు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వ వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎఎం చారీ, ఎండి యాకూబ్ అలీ, బొజ్జా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బొడ్రాయి కొలుపు

**-గ్రామ ప్రజల సుఖశాంతుల కోసం ప్రత్యేక పూజలు**



ప్రజాపక్షం/చంద్రుగొండ: చంద్రుగొండ మండలంలోని మంగయ్యబంజర గ్రామంలో బొడ్రాయి కొలుపు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ బొజ్జ నాయక్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సంప్రదాయాలను పరిరక్షిస్తూ నిర్వహించిన ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం దేవతల ఆశీస్సులు ఉండాలని కోరుతూ సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పగా, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి



ప్రజాపక్షం/కారేపల్లి: సంయుక్త కిసాన్ మోర్చా(ఎంకేఎం)దేశ వ్యాప్త నిరసన పిలుపులో భాగంగా అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పేరుపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో పాటు ఎంఎస్‌పీ జీవోలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ రైతులు అధిక పెట్టుబడులతో పంటలు పండిస్తున్నా కేంద్ర ప్రభుత్వం సిటూప్లస్ 50శాతం సూత్రం ప్రకారం కనీస మద్దతు ధర ప్రకటించడం లేదని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, రైతాంగానికి నష్టం కలిగించే నూతన వ్యవసాయ, విద్యుత్ చట్టాలను రద్దు చేయాలని, ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, అల్లం చంద్రయ్య, గురువయ్య, మద్దెల రామ్మూర్తి, గడ్డం వెంకన్న, కావేటి నాగేశ్వరరావు, తులసియా నాయక్, రామనాథం, లక్ష్మీనారాయణ, వై జానకి, సుగుణ, ఎల్లమ్మ, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**-సుమన్ ఐ కేర్ సెంటర్ సేవలు అభినందనీయం: సర్పంచ్ టోని**



ప్రజాపక్షం/కారేపల్లి: సుమన్ ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో కారేపల్లి జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ టోని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లి, పరిసర గ్రామాల ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. శిబిరంలో వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులతో పాటు కళ్లజోడులను కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అశోక్, రాజేష్, బాలినేని వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి , వార్డు సభ్యులు మేకల కుమార్, రావుల రాజశేఖర్, అంజయ్య, సర్దార్, యాకుబ్ అలీ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన సర్పంచ్



ప్రజాపక్షం/కరకగూడెం: కరకగూడెం మండలం కలవలనాగారం గ్రామానికి చెందిన సర్పంచ్ కల్తీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను వివరించారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న సుమారు 140 కుటుంబాలకు పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని, గతంలో కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిన పోడు పట్టాల ప్రక్రియను పునఃప్రారంభించి అర్హులకు పట్టాలు అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కోరారు. అలాగే గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అంతర్గత రహదారుల అభివృద్ధి, పంచాయతీ పరిధిలోని అంగోరుగూడెం గ్రామానికి విద్యుత్ మరియు రహదారి సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్తీ విజయ్ కుమార్, కలం సాంబమూర్తి, ఇర్ప బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, నర్సమ్మ, తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత జావిద్‌కు ఘన నివాళి

**-జావిద్ కుటుంబానికి అండగా నిలుస్తాం**
**-మంత్రులు పొంగులేటి, తుమ్మల, అజారుద్దీన్**
**-నివాళులర్పించిన మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహ్మద్ జావిద్‌కు కాంగ్రెస్ పార్టీ ఘనంగా నివాళులర్పించింది. కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిల్లో పనిచేసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జావిద్ సంస్మరణ సభ ఆదివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో వైఎస్ఆర్ నగర్ కాలనీలోని రెడ్‌హిల్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా జావిద్ చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ జావిద్ తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధి కోసం పని చేశారన్నారు.పార్టీ ఏ కార్యక్రమం అప్పగించినా తూచ తప్పకుండా పని చేసిన జావిద్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. పదేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా ఖమ్మం నగరంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించ దంలో ముందు వరుసలో నిలిచారన్నారు. ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని వారు తెలిపారు. కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన జావిద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రులు, కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వి. హన్మంతరావు, ఎంఎల్‌ఎ రాందాస్ నాయక్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కార్పోరేషన్ ఛైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్‌బాబు, నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు సిద్ధం కండి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజా ఉద్యమాలకు సిపిఐ కార్యకర్తలు సిద్ధం కావాలని ప్రజా ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని కేవలం సంపన్నులు అవినీతి పరుల కోసమే పాలన సాగుతుందన్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ని రాజన్నగూడెంలో ఆదివారం పార్టీ పతాకాన్ని మల్లేష్ ఆవిష్కరించారు. కమ్యూనిస్టుపార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో మల్లేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకునే స్థితిలో పాలకులు లేరన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలోనూ, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలోనూ పాలకులు వైఫల్యం చెందారన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని హామీలను నిలబెట్టుకునే దిశగా పాలన సాగడం లేదన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన నెలకు రూ. 2,500, తులం బంగారం పథకాలను వెంటనే అమలు చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు సంబంధించి పింఛన్ పెంపు, పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని మల్లేష్ తెలిపారు. నగర ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, స్థానిక సిపిఐ నాయకులు నజీర్, జానిమియా, మదార్ సాహెబ్, జొన్నలగడ్డ వెంకన్న, హుస్సేన్‌మియా, చాంద్‌మియా, నాగనబోయిన నాగేశ్వరరావు, పోతురాజు వెంకటేశ్వర్లు, ఆముదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పౌర్ణమి సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్డులో ఆదివారం భగవద్గీత ప్రచారం చేశారు. ఆధ్యాత్మిక మార్గంలో సత్య, అసత్య విచక్షణ కలిగి నిజమైన జ్ఞానాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఇంటింటికి తిరిగి భగవద్గీత సారాంశాన్ని వివరించారు. నిజాయితీతో కూడిన నిజమైన మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా సంతృప్తికరమైన జీవితాన్ని పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సత్యం, సభ్యులు విజయ, ఉమేష్, మమత, సుజాత, కల్పన, అరుణ, శ్రీను, సాయి, రాము, అఖిల్ పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**మణుగూరు డిపో జేఏసీ డిమాండ్**



**ప్రజాపక్షం/మణుగూరు:** రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఆదివారం మణుగూరు డిపోలో ఆర్టీసీ కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీని పూర్తి స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో కార్మికులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం ఆర్టీసీ కార్మికులు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన డిమాండ్లు ఇంకా నెరవేరలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు శుభవార్త అందించి, విలీన ప్రకటన చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కావడం ద్వారా సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ ప్రయోజనాలు అందుతాయని వారు అభిప్రాయపడ్డారు. కార్మికుల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని మణుగూరు డిపో జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ నిరసన కార్యక్రమంలో మణుగూరు డిపోకు చెందిన పవన్ కుమార్, మురళి, అశోక్,శ్రావణి సందీప్ వెంకటేశ్వర్లు, పూర్ణ, రాంబాబు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివారం పెవిలియన్ మైదానంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో వాకర్స్ కమిటీ ఆధ్వ ర్యంలో పది అడుగుల బాహుబలి సిగరెట్‌ను తయారు చేసి దహనం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వద్దె రామనాథం, రాకం శ్యాంబాబులు మాట్లాడుతూ పూర్వం పొగాకును తాంబూలాల్లో కూడా వాడేవారన్నారు. పొగాకు ప్రస్తుతం ప్రాణాంతకంగా తయారైందన్నారు. పొగాకు మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పొగాకు ఉత్పత్తులను నిషేధించాలని కోరారు. పొగాకు పదార్థాలకు దూరంగా ఉంటామని వాకర్స్ కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకుడు, నడక సాధకులు మందా వెంకటేశ్వర్లు, విజయ్, శ్రీనివాస్, నర్సింహారావు, మురళీ, రిటైర్డ్ ఉపాధ్యాయులు తాళ్లూరి వేణు, వీరబాబు, డా॥ రామకృష్ణ, పాషా, సత్యం, శంకర్, వెంకట్, రమా, శేఖరం, మాధవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళకు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ వైస్‌చైర్మన్ కట లసంతోష్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, వార్డు కౌన్సిలర్లు మాదినేని సునీత, వుంద్రు వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు, వుంద్రు శ్యామ్‌బాబు, లయన్స్ క్లబ్ సభ్యులు సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గణిత అధ్యాపకులు రామారావుకు నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రముఖ గణిత అధ్యాపకులు బస్వారాజు వెంకట రామారావు (బివి రామారావు)మృతి పట్ల పలువురు నివాళులర్పించారు. గణిత అధ్యాపకులుగా ఖమ్మం జిల్లాలో వేలాది మంది విద్యార్థులను ఉపాధ్యాయ, ఉద్యోగులుగా ఉన్నత స్థానంలో నిలిపిన విశ్రాంత అధ్యాపకులు బివి రామారావు శనివారం మృతి చెందారు. నెహ్రూనగర్‌లోని ఆయన స్వగృహంలో ఉంచిన భౌతికాయానికి ఎస్‌జిపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, మనోహర్ రాజు, బుచ్చయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వివిధ అధ్యాపక, ఉద్యోగ సంఘాల నాయకులు రామారావు భౌతికాయానికి నివాళులర్పించారు. బివి రామారావు ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో1964లో ట్యూటర్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి వరంగల్, మంచిర్యాలలో పనిచేశారు. 1992లో ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో సీనియర్ అధ్యాపకులుగా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం ఖమ్మంలోని ఎక్స్‌లెంట్ కళాశాల వ్యవస్థాపకులలో ఒకరిగా, జిల్లా విద్యా రంగంలో గణిత మేధావిగా కీర్తి గడించారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన ఎంఎల్ఏ ఏలూరి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇటీవల నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో గాయ పడి ఖమ్మం స్తంభాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త బైరు అప్పారావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్చూరు నియోజక వర్గ ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు ఆదివారం పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి అప్పారావును ఎంఎల్ఏ సాంబశివరావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వక్కంతుల వంశీ, కన్నేటి పృథ్వీ, మల్లెంపాటి రాము, నాగండ్ల లక్ష్మణ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అడ్మిషన్ల వేట..!




- తల్లిదండ్రులకు కార్పొరేట్ వల
- నాణ్యమైన విద్య, టాప్ ర్యాంకుల పేరుతో గమ్మత్తు మాటలు
- జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ కోచింగ్‌ల పేరుతో అదనపు బాదుడు
- ఫలితాల కంటే ఫీజుల పైనే మక్కువ
- అడ్మిషన్ల కోసం ఆఫర్లు, హామీలు


**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఇంటర్ కాలేజీలు నేటి నుండి ప్రారంభం కానుండటంతో కార్పొరేట్, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు అడ్మీషన్ల జోరును మరింతగా పెంచాయి. తమ కాలేజీ సత్తా ఇంతా...మా ర్యాంకులు ఇవిగో అంటూ రంగు రంగు కరపత్రాలు అచ్చు వేయించి పంపకాలు చేస్తున్నారు. నీట్, జేఇఇ మెయిన్స్, అడ్వాన్స్ పేరుతో ఆకట్టుకునే మాటలు. ప్రస్తుతం ట్రెండ్‌కు తగ్గట్లుగా ఏఐలో అదనంగా శిక్షణ ఇస్తామంటా మభ్య పెడుతున్నారు. ఏసి గదుల్లో తరగతులు, అనుభవం ఉన్న అధ్యాపకుల పర్యవేక్షణలో నిత్యం స్టడీ హావర్స్, ప్రత్యేక బస్సులు అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందు కోసం ఏర్పాటు చేసుకున్న పిఆర్‌ఓ వ్యవస్థ ఇంటింటికీ తిరుగు తోంది. ఆఫర్లు, హామీలతో తమ కళాశాల్లో చేరేందుకు వల వేస్తున్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లల భవిష్యత్ కోసం ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. మార్కులు, ఎంట్రన్స్ ఫీజుల రాయితీలు అంటూ నమ్మబలికి తమవైపుకు ఆకర్షించుకుంటున్నారు.

**ఆకర్షణీయమైన పేర్లు :**
కార్పొరేట్ విద్యా సంస్థలు కొన్ని ఆకర్షిణీయమైన పేర్లు పెడుతున్నాయి. ఆ పేర్ల ఆధారంగా బ్యాచ్‌ల పేర్లు, ఫీజులు లెక్కకడుతున్నారు. ఏసి క్యాంపస్, నాన్ ఏసి క్యాంపస్ పేరుతో అదనంగా లాగుతున్నారు. సంస్థల మాటలకు మోస పోయి తల్లిదండ్రులు పిల్లల సామర్థ్యాన్ని గమనించకుండా లక్షలాది రూపాయల ఫీజులు దారపోస్తున్నారు.

**ఫీజుల మోత :**
కార్పొరేట్ విద్యా సంస్థల్లో బ్యాచ్‌ల ఆధారంగా ఫీజులు గుంజుతుంటారు. హాస్టల్ వసతి, ఇతరత్రా ఫీజులతో అన్ని రకాల పీజులు కలిపి రెండేల్లకు రూ.4 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు వెచ్చించాల్సి వస్తోంది. కొన్ని ప్రైవేటు కళాశాలల్లో డే స్కాలర్స్‌కు రూ.25 వేల నుండి రూ.40 వేల వరకు ఏడాదికి ఖర్చు వస్తోంది. మరి కొన్నింటిలో రూ. 1 లక్ష వరకు ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రభుత్వం నిబంధనలు ఎక్కడ ? :**
ముందస్తు అడ్మీషన్లు చేయరాదనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల పిఆర్‌ఓ వ్యవస్థ దూకుడు ప్రదర్శిస్తోంది. రంగురంగుల బ్రోచర్ల పంపకాలు, కమీషన్ల ముట్టజెదుతూ అడ్మీషన్లు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. పది పరీక్షల సమయంలోనే ఈ తతంగం మొదలైంది. ముందుగానే సీట్లు రిజర్వేషన్ కోసం అడ్వాన్స్ రుసుములు కట్టించుకున్నారు. ముందుగా అడ్మీషన్ తీసుకుంటే రాయితీ ఇస్తామంటూ ఆఫర్లు విసిరారు. ఈ వ్యవహారాన్ని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకండా పోయింది.

## వడదెబ్బకు వానరం మృతి.. ఘనంగా అంత్యక్రియలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఎండ తీవ్రత కు వానరం మృతి చెందటంతో గ్రామస్తులు అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని మంగాపురంతండా లో ఆదివారం ఓ వానరం ఎండ తీవ్రత కు గ్రామస్తులు చూస్తుండుగానే, ప్రధాన సెంటర్ లో కుప్పకూలింది. గత కొంత కాలం నుంచి గ్రామంలో రామాలయం దగ్గర నిత్యం సంచరిస్తుంది. రామాలయం వద్ద ఎండ దెబ్బకు మృతి చెందటంతో గ్రామస్తులు వానరంకు కుంకమ్మ చల్లి, డప్పు వాయిద్యాలతో అంత్యక్రియలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు దీర్ఘావత్ రాధాకృష్ణమూర్తి, కోటేశ్వరరావు, నాగరాజు, తేజావత్ శంకర్, బీ.వెంకటేశ్వర్లు, తేజావత్ మల్లిఖార్జున్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**3 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు...**
ప్రజాపక్షం/నేలకొండపల్లి : కానిస్టేబుల్ బాణోత్ ప్రసాద్ జ్ఞాపకార్థం ఈ నెల 3 నుంచి జిల్లా స్థాయి. క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆజెయ్ తండా యూత్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కానిస్టేబుల్ ప్రసాద్ ను స్మరించకుంటూ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో యువత లో దాగి ఉన్న క్రీడా స్పూర్తిని వెలికితీసేందుకు తండా యూత్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 3 నుంచి జిల్లా స్థాయి లో క్రికెట్ టోర్నమెంట్ కి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావునా ఆసక్తి గల క్రీడాకారులు పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విజేతలకు షీల్డ్, నగదు బహామతులను అందించనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆజయతండా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై కమల శ్రేణుల కసరత్తు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బి.ఎల్.ఏ 2 కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాల కు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ చేపట్టే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) లో కొత్త ఓటర్లను నమోదు చేయడం, డూప్లికేట్ మరియు నకిలీ ఓటర్లు తొలగించడం, ఓటర్ల వివరాల్లో ఉన్న పొరపాట్లను సరి చేయడం, పూర్తిస్థాయి ఖచ్చితమైన ఓటర్ జాబితా రూపొందించడం ఎన్నికల కమిషన్ చేపట్టబోతుంది అన్నారు. కావున బిజెపి తరఫున బి.ఎల్.ఏ 2 నియమించబడ్డ వారందరూ కూడా ఇంటింటా సర్వేలో పోలింగ్ బూతులు వారిగా అధికారుల వెంట పాల్గొని నిజమైన ఓటర్లకు న్యాయం జరిగే విధంగా, నకిలీ ఓటర్లను గుర్తించి ఎన్నికల అధికారులకు బి.ఎల్.ఏ2 లు తెలియజేయాలి అని బిజెపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భూక్య రమేష్, మాజీ మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, మండల ఉపాధ్యక్షులు ధరావత్ బాల కిషన్, కిష్టంశెట్టి గోపాలరావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ భూక్య చరణ్, పురేటి వెంకటేశ్వర్లు, నర్వనేని కృష్ణ, పూతర్లపాటి నవీన్, పృద్వి, పది మల్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలను ప్రజలు గుర్తుంచుకుంటారు..




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో విధులు నిర్వహించి శాంతిభద్రతల పరిరక్షమకు ఉద్యోగులు చేసిన సేవలను ప్రజలు కలకలాం గుర్తుంచుకుంటారని స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఎన్నోఏళ్లుగా సేవలు అందంచి పదవీ విరమణ పొందిన అధికారులను ఆదివారం ఎస్‌పి కార్యాలయం ఆవరణలో ఘనంగా సన్మానించారు. అదే విధంగా సబ్ ఇన్స్‌పెక్టర్లుగా బదిలీపై వచ్చిన ఇద్దరు అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్లపాటు నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కల్పించడం అభినందనీయం అన్నారు. శేషజీవితం హాయిగా గడపాలని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతీ పైసాను వృధా చేయకుండా భవిష్యత్ అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఇంద్రసేనా రెడ్డి, కరుణాకర్, ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణపె అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మన్ కి బాత్ కార్యక్రమం ను ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల పై ప్రజలలో చైతన్యం కల్పించాలని సూచించారు. ఓటర్ల సవరణ, ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మన్ కి బాత్ కార్యక్రమంలోని ప్రధాన అంశాల ను క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు కేంద్రం అందించే నిధుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా సోసైటీలలో సిద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యాక్షుడు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, తొగాటి నాగచారీ, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశ్వీరదించిన రాయల



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని కోరట్లగూడెం లో ఆదివారం చిన్నారులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆశ్వీరదించారు. గ్రామం లోని బచ్చలకూరి నాగేశ్వరరావుసునీత కుమారుడు, కుమార్తె కార్తీక్, కార్తీక ల పుష్పాలంకరణ, పంచెకట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పగిడికత్తుల నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కార్మిక నేత పగిడికత్తుల నాగేశ్వరరావు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యునిగా వరుసగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనగామ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ ఆల్ హమాలి ఫడరేషన్ (సిఐటియు) నాల్గవ రాష్ట్ర మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది. నాగేశ్వరరావు ఎన్నిక పట్ల మండల కార్మిక వర్గాలు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ, హమాలీ కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామన్నారు.